
# హలో బిసి ! చలో కరీంనగర్. !!





కోడూరి చంద్రయ్య

**ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్**

నేడు 31 జూలై 2024 రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ కులాల భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగినది. ఈనెల 14వ తేదీ నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు కొరకై బిసి కుల జనగణన సాధన యాత్ర పేరిట కామారెడ్డి నుండి యాత్ర ప్రారంభించి నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ముగుస్తున్నది. రాష్ట్రంలోని బీసీ కులాల వారిలో చైతన్యం తీసుకురావాలని ! బీసీ కులాల నాయకులలో ఐక్యత తీసుకురావాలని విద్యావంతుల్లో ఆలోచన విధానం పెంచాలని గౌరవనీయులు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు వారి సహచరులు, అనుచరులు, ప్రముఖ బేసిక్ కులాల నాయకులు ఈ 18 రోజులుగా సాధన యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా, మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి బీసీ కులాల సోదర సోదరీమణులు భారీ ఎత్తున హాజరై తమ ఐక్యతను చాటుతూ ఉద్యమానికి మేము ముందున్నాం అని ప్రకటించవలసిన అవసరము ప్రతి బీసే కుల సోదర సోదరీమణులపైన ఉన్నది. స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నది. కానీ మనకు అప్పటినుండి ఇప్పటివరకు కూడా కేంద్ర ప్రభుత్వాలు ఎలాంటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక అసమానతలు తొలగిపోకుండా అణచివేస్తూ వస్తున్నాయి. మొన్న 22వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో దేశంలోని 145 కోట్ల జనాభాలో 80 కోట్ల మంది బీసీ కులాల వారు ఉంటే ! కేవలం 3000 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించారు. అంటే ప్రతి ఒక పౌరునికి బీసీ కులాల వారికి 30 రూపాయలు అభివృద్ధి సంక్షేమం కొరకు కేటాయించినట్లుగా ఉన్నది. అదే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభా ఉంటే ! అందులో సుమారు రెండు కోట్ల బీసీ కులాల జనాభా కోసం 9200 కోట్లు కేటాయించారు. ఆ బడ్జెట్ కూడా తక్కువనే కానీ కేంద్ర ప్రభుత్వం కంటే కొంత మెరుగ్గా ఉన్నది. కాబట్టి మనము మన ఇంటి నుండి బయటకు వెళ్లకపోతే ! మన నోరు తెరవకపోతే ! మనం ఆకలై మాడిపోతాం . . . తప్ప ! మనకు బుక్కెడు తిండి పెట్టే వాళ్ళు ఎవరూ లేరు. బీ సి కులాల విద్యావంతులారా ! మీరు విద్యావంతులై ఉండి కూడా స్తబ్దంగా ఉంటే, దేశ బీసీ సమాజం నాశనమైపోతున్నది. మీరు ముందుకు రావాలి. మీ వాణి వినిపించాలి. . మన వాటా మనం దక్కించుకోవాలి. కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం చేస్తామని రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ అధినాయకులు ప్రకటించారు. దానిని పూర్తి చేయడానికి ఆ హామీని అమలు చేయడానికి నేడు ఈ కాంగ్రెస్ పెద్దలు వెనుక ముందు అడుగులు వేస్తున్నారు. మీరు ప్రకటించిన హామీని మీరే కచ్చితంగా అమలు చేసి బీసీలకు రిజర్వేషన్లు దక్కే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. అసలు రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ మరియు జాతీయ సంఘాలు 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు దక్కాలని కోరుకోవాలి ! కానీ కాంగ్రెస్ వారు ప్రకటించిన 42%నే కోరడం వలన మనము నష్టపోతున్నాము. అది సరైన నిష్పత్తి కాదు ! ఎవరి చందాన వాళ్లు కోరడం వలన. . ఈ గందరగోళంలో రాష్ట్ర ప్రభుత్వం మనను మరింత తికమక పరుస్తుంది సరే ! ఏదైనా కూడా, మన హక్కును సాధించుకోవడానికి నేడు కరీంనగర్ లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామంలో నుండి బీసీ కులాల వారు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. బీసీ కులాల వారు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రము. తరిగొప్పుల మహేందర్ గారు బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కుమ్మరి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి కోడూరి చంద్రయ్య గారు బీసీ కులాల ఉద్యమ పోరాటం సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు


తెలంగాణ
న్యాయవాదుల హక్కుల
పరిరక్షణ సమితి రాష్ట్ర
అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్
ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్
నాయకుడు

